'ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం'

శ్రీశైలంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యేలు

శ్రీశైలం, జూన్ 1 : శ్రీశైల మహాక్షేత్రంలో మల్లికార్జున సత్ర సంఘం ఆర్యవైశ్య దివ్యసేవాధామం సంయుక్త ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల ఆర్యవైశ్య సంఘం నిర్మించిన టీజీ లక్ష్మీ వెంకటేశ్ భవన్ వార్షికోత్సవం ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా రెండోరోజు శనివారం ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి దంపతులు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. శుక్రవారం రాత్రి క్షేత్రానికి చేరుకున్న వీరు శనివారం తెల్లవారుజామున భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను దర్శించుకుని టీజీ భవన వార్షికోత్సవ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మిడిదిడ్డి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, రామకృష్ణ, ఆంజనేయులు, చంద్రశేఖర్, పోలసాయిబాబా తోపాటు సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

మహిళల రక్షణే షీటీమ్ ప్రధాన లక్ష్యం

- అదనపు కలెక్టర్ సీహెచ్.రామేశ్వర్

నాగర్‌కర్నూల్, జూన్ 1 : మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిలతో, మరే విధమైన వేధింపుల వల్ల గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్‌లు పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థినులు, మహిళలు, అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, మహిళలు పనిచేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా వెంటనే నిర్భయంగా షీటీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సప్, వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు QR Code ద్వారా లేదా 8712657676కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

పనుల వివరాలను తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

తాడూరు, జూన్ 1 : 'మన ఊరు – మనబడి' కింద పాఠశాల భవన నిర్మాణ పనులు మండలంలో ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే పాఠశాల ప్రారంభంలోపు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మండలంలోని మేడిపూర్‌లోని పీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల భవన నిర్మాణ పనులు, మండల కేంద్రంలోని పీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించారు. 'మన ఊరు – మనబడి' కింద పాఠశాల భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇంకా చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటిని పాఠశాల ప్రారంభంలోపే నిర్మాణం పూర్తి చేయాలన్నారు. మౌలిక వసతుల పరిష్కారానికి రూ.20నుంచి రూ.25వేల వరకు చిన్న మరమ్మతులకు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో జ్యోతి, ఉపాధ్యాయులు, ఉన్నారు.

బడీడు పిల్లలు పాఠశాలలోనే ఉండాలి

తిమ్మాజిపేట, జూన్ 1 : తిమ్మాజిపేట మండలం బడిబాట కార్యక్రమం శనివారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 3 నుంచి 19 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా బడీడు పిల్లలు, ఎక్కడైనా వ్యవసాయ పనులు, గేదెలు కాస్తు, కూలీ పనులలో ఉంటే వారిని బడిలో చెర్పించాలని తీర్మాణించారు. అనంతరం ఎంపీడీవో, తాస్దీల్దార్, ఎంఈవో, ఎస్సై, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఎపీఎంలతో కమిటీని వేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లక్ష్మిదేవి, తాసీల్దార్ మోహన్, ఎంఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, జూన్ 01 : బడీడు పిల్లలందరు పాఠశాలలోనే ఉండాలని మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి సూచించారు. శనివా రం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి నిర్వహించే బడిబాట కార్యక్రమం గురించి ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సమావేశంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

పేద విద్యార్థిని చదువుకు ఉప్పల ట్రస్ట్ చేయూత

కల్వకుర్తి, జూన్ 1 : కల్వకుర్తి మండలం తుర్కలపల్లికి చెందిన ప్రజ్ఞ పైచదువుల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. పేద కుటుంబానికి చెందిన ప్రజ్ఞ పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఇంటర్ చదివేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో బీఆర్ఎస్‌వీ నాయకుడు దారమోని గణేశ్ సహకారంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్‌ను శనివారం సంప్రదించారు. ప్రజ్ఞను చదివించేందుకు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా ఆకాశ్ కళాశాల యజమాన్యంతో మాట్లాడి కళాశాలలో అడ్మిషన్ ఇప్పించారు. ఇంటర్ చదువేందుకు చేయూతనందించిన ఉప్పల వెంకటేశ్‌కు విద్యార్థిని ప్రజ్ఞ, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★Mahaboobnagar, Kamala Nehru Cly. Bayamma Thota, Indp. House 372 Yds. House No. 1-4-130/4/A9, E/F, 2000 Sft. Ph: 9949918256, 9440295825.

NT-327835

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-327724-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

విత్తనాలలో నాణ్యత లోపిస్తే చర్యలు

- ఆర్డీవో మాధవి

అచ్చంపేట టౌన్, జూన్ 1 : విత్తనాల క్రయ విక్రయాలలో నాణ్యత లోపిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో మాధవి హెచ్చరించారు. శనివారం అచ్చంపేటలో ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్స్‌డ్ ఎరువుల దుకాణం డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే సరఫరా చేయాలన్నారు. అనంతరం ఆమె ఫర్టిలైజర్ దుకాణంలోని రికార్డులను పరిశీలించారు. రికార్డులను అనునిత్యం సక్రమంగా ఉండాలన్నారు. ఎమ్మార్పీ ధరలకంటే అధికంగా అమ్మితే రైతులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. తనిఖీల్లో వ్యవసాయ అధికారి కృష్ణయ్య, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దండలో ఆగ్రో కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై రవి, ఏవో మంజుల

జాగ్రత్తలు తప్పనిసరి

అచ్చంపేట రూరల్, జూన్ 1 : రైతులు విత్తనాలు కొనుగోలులో తప్పనిసరి జాగ్రత్తలు పాటించాలని ఏఈవోలు ఆయా గ్రామాల్లో అవగాహన కల్పించారు. మండలంలోని ఎద్దుమిట్టతండా, ఐనోల్, ఘణపూర్‌లో శనివారం రైతులతో సమావేశమై వ్యవసాయరంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను, మార్పుల విత్తనాల ఎంపిక తదితర అంశాలపై పలు సూచనలు తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతు బిల్లును తీసుకోవాలన్నారు. లూజు విత్తనాలుంటే కొనుగొలు చేయకూడదని, విత్తన ప్యాకెట్ బిల్లును పంటకాలం పూర్తయ్యేవరకు భద్రపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

బిజినేపల్లి, జూన్ 1: మండల కేంద్రమైన బిజినేపల్లిలో శనివారం ఏవో నీతి, సీఐ శంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రధానంగా ఆగ్రో రైతు సేవా కేంద్రం, భాగ్యలక్ష్మి ఏజెన్సీ, రూరల్ డెలవల్‌మెంట్ సొసైటీ కనకదుర్గా ఏజెన్సీ, ఎస్ఎల్ఎన్ ట్రేడర్స్‌ల్లో తనిఖీ నిర్వహించమన్నారు. తనిఖీల్లో భాగంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేయాలన్నారు. ఇందులో భాగంగానే వివిధ రకాలైన పత్తి, కంది, జొన్న శాంపిళ్లను సేకరించి హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయించొద్దని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తిరూరల్, జూన్ 1 : గ్రామీణ ప్రాంత రైతులకు గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని నకిలీ విత్తనాలు విక్రయించి వారిని మోసం చేయొద్దని ఫర్టిలైజర్ దుకాణ దారులకు కల్వకుర్తి సీఐ నాగార్జున, ఏవో శ్రీలత సూచించారు. శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాలను సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, ఏవోలతో కలిసి సందర్శించి దుకాణాల్లో ఉన్న విత్తనాల ప్యాకెట్లను, వాటి తయారీ, తయారుచేసిన తేదీ, నాణ్యతలను పరిశీలించి నమూనాలను సేకరించారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

తాడూరు, జూన్ 1 : రైతులకు ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏడీఏ టెక్నికల్ పూర్ణచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని ఇంద్రకల్, ఐతోల్ గ్రామాల్లోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక ధరలకు విత్తనాలను విక్రయించొద్దని డీలర్లకు సూచించారు. అదేవిధంగా ఇంద్రకల్‌లో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, ఐతోల్‌లో ఏఎస్ ట్రేడర్స్, ఆనంద్ కిసాన్, సిర్సవాడలోని సాయి బాలాజి ట్రేడర్స్, శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్‌ల్లో తనిఖీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. రైతులకు కల్తి విత్తనాలను విక్రయించొద్దని డీలర్లకు సూచించారు.

'ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి'

వెల్దండ, జూన్ 1 : ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవని ఎస్సై రవి, మండల వ్యవసాయాధికారి మంజుల అన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంతో పాటు అజిలాపూర్, బైరాపూర్ గ్రామాల్లో ఎరువులు, విత్తనాల దుకాణాలను వారు పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా డీలర్లకు స్టాక్ రిజిస్టర్‌లో ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. పీవోఎస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలు జరపాలని పేర్కొన్నారు. స్టార్ బోర్డులో ఎరువుల వివరాలు పొందుపర్చాలన్నారు. కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

అచ్చంపేట టౌన్ : రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో మాధవి

అచ్చంపేట రూరల్ : ఘణపూర్‌లో రైతులతో సమావేశమైన ఏఈవో రాగాసంధ్య

నేడు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

నాగర్‌కర్నూల్, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఆదివారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ ఉదయ్‌కుమార్ జాతీయ పతాకావిష్కరణ, 8:45 గంటలకు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆగమనం, 8:50 గంటలకు జిల్లా మెజిస్ట్రేట్ పరేడ్‌కు వచ్చి 8:55 గంటలకు తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద శ్రద్ధాంజలి ఘటించనున్నారు. 9:05 గంటలకు పోలీస్ కవాతు, 9:20 గంటలకు వందన సమర్పణ ఉంటుంది. అందులోభాగంగా పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతోపాటు కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాలతో పాటు జిల్లాలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వేడుకలకు ముస్తాబయ్యాయి.

ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

అచ్చంపేటలో..

అచ్చంపేట, జూన్ 1 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పాల్గొననున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండావిష్కరణకు తగిన ఏర్పాట్లు చేశారు.

బల్మూరులో..

బల్మూరు, జూన్ 1 : నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అధికారులు శనివారం ప్రభుత్వ కార్యాలయాలను ముస్తాబు చేశారు. కార్యాలయాలకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆదివారం జెండావిష్కరణ కార్యక్రమాలు, వివిధ సమావేశాలను ప్రజాసంఘాల, కులసంఘాల నాయకులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌దే పాలమూరు ఎమ్మెల్సీ

వంగూరు, జూన్ 1 : ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. అధికార కాంగ్రెస్ స్థానిక ప్రజాప్రతినిధులకు పెద్దెత్తున డబ్బులు అందజేసి ఓట్లను పొందాలని చూసినా చివరికీ బీఆర్ఎస్ అభ్యర్థే గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు.

వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి రూరల్, జూన్ 1 : కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జహంగీర్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించిన ఇంగ్లిష్ వేసవి శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో బాసునాయక్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు 30 రోజులపాటు విద్యార్థులకు ఇంగ్లీష్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. వేసవి శిక్షణలో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి శిబిరం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఇంగ్లిష్ డిక్షనరీలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆశాదీప్‌రెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్, రాజ్యలత, రాజవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

అచ్చంపేట టౌన్, జూన్ 1 : అధికఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన అచ్చంపేట పట్టణంలోని ఎంఈవో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ జరుగుతుందని ఎలాంటి అనుమతిలేకుండా ఏటా 20 నుంచి 30శాతం ఫీజులను యాజమాన్యాలు పెంచుతున్నారన్నారు. గుర్తింపుపొందిన ప్రతి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో 25శాతం సీట్లను బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు కేటాయించి ఉచిత విద్యను అందించాలన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాముయాదవ్, రమేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నాగర్‌కర్నూల్, జూన్ 1: ప్రతి చిన్నారికి చేసిన వ్యాక్సిన్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్‌నాయక్ సూచించారు. ఈ సందర్భంగా శనివారం నాగర్‌కర్నూల్‌లోని సబ్‌సెంటర్‌తోపాటు ఎండబెట్ల, చర్ల ఇటిక్యాల, చర్ల తిర్మలాపూర్ గ్రామాల్లో నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు తమ పరిధిలోని వ్యాక్సిన్ డ్యూలిస్టులో ఉన్న ప్రతి చిన్నారిని వ్యాక్సిన్ సెంటర్‌కు తీసుకొచ్చి వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. వ్యాక్సిన్ వేయించిన చిన్నారులందరికీ వివరాలను ఎప్పటికప్పుడు యూ విన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, ఏఎన్ఎంలు కవి, కవితా రాణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారి

ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 1 : ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం కిరాణ దుకాణాల యాజమానులకు మున్సిపల్ కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి ఆరోగ్య కరమైన జీవనం గడుపుదామని పేర్కొన్నారు. ముఖ్యంగా కిరాణ దుకాణ యాజమానులు తమ షాపులకు వచ్చే ప్రజలకు ప్లాస్టిక్ కవర్‌ల్లో సామాన్లను వేసి పంపరాదన్నారు. ప్రతిఒక్కరూ ప్లాస్టిక్‌ను నిర్మూలించి ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చి దిద్దాలని కోరారు. సమావేశంలో మేనేజర్ యాదయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, కిరాణ దుకాణ యాజమానులు ఉన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, జూన్ 1 : ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని మాతృభూమి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రమాకాంత్ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో బట్ట బ్యాగులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వలన పర్యావరణానికి ఎంతో కీడు కలుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ స్థానంలో బట్టసంచులను సంస్థలోని మహిళలతో తయారు చేసి వాటి మీద ప్లాస్టిక్ వద్దు పర్యావరణానికి ముద్దుఅని వ్రాసి దాని ఆధారంగా ప్రజలలో కొంతమార్పు కలిగి ప్లాస్టిక్‌ను కొంతవరకు నిషేధించవచ్చన్నారు.

25 సంచుల నల్లబెల్లం పట్టివేత

లింగాల,జూన్ 1 : 25 సంచుల నల్లబెల్లం పట్టుకొని వ్యక్తిపై కేసునమోదు చేసిన ఘటన శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై జగన్‌మోహన్ తెలిపిన కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన శ్రీశైలం అనే వ్యక్తి తన వ్యవసాయ పొలంలో ఉన్న గడ్డివాములో 25 సంచుల నల్లబెల్లం, 10కిలోల పటికను ఉంచినట్లు సమాచారం వచ్చినట్లు తెలిపారు. ఘటనా స్థలానికి వెళ్లి స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్‌మోహన్ మాట్లాడుతూ అక్రమంగా నల్లబెల్లం క్రయ విక్రయాలు, అక్రమ రవాణ చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుకట్రాక్టర్లు పట్టివేత

లింగాల, జూన్ 1 : మండలంలోని అంబట్‌పల్లి గ్రామ శివారులో శనివారం అక్రమంగా తరలిస్తున్న ఇసుకట్రాక్టర్లను పట్టుకొని కేసునమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలం ముకిడిగుండెంకు చెందిన మూడావత్ రాజు, మూడావత్ సేవ్య అనే వ్యక్తులు అంబట్‌పల్లికి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా గ్రామస్తుల సమాచారం మేరకు అక్కడికి చేరుకొని పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుకట్రాక్టర్లను అదుపులో తీసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, జూన్ 1 : కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జూన్ 8వ తేదీన జరగబోయే రెండో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడానికి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ గత సంవత్సరం కాలం నుంచి లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యాయన్నారు. మన జిల్లాలో రాజీ కుదుర్చుకునే కేసులు 8,287 ఉన్నాయని, జూన్ 8వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా పోలీస్ అధికారులు, న్యాయశాఖ అధికారులు కలిసి పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ఇరువర్గాల వారికి నచ్చజెప్పి రాజీకు దుర్చుకునే విధంగా చూడాలని కోరారు. ఎక్సైజ్, విజిలెన్స్, ఎలక్ట్రిసిటీ అధికారులతో మాట్లాడుతూ కాంపౌండింగ్ అయ్యే కేసులు అన్ని పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమతారెడ్డి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది దేవిక, కేశవరెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన జడ్జి రాజేశ్‌బాబు

భక్తిశ్రద్ధలతో వార్షికోత్సవ పూజలు

లింగాల, జూన్ 1 : మండలంలోని పద్మన్నపల్లిలో ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సుదర్శనచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రోత్సరణ నడుమ ఆలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామికి హోమాలు, అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవీసేవ్యనాయక్, ఆలయ అధ్యక్షుడు రాజు, భక్తులు ఇంద్రాసేనరెడ్డి,శంకర్, శ్రీనివాసులుచంద్ర, రాంచందర్, తిరుపతమ్మ, శ్రీనివాసులు, వెంకట్రాములు పాల్గొన్నారు.

రేపు